అక్షర విజేత
RNI NO :- TELTEL/2021/81079
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల పాఠకుల మన్ననలు పొందిన విజేత దిన పత్రిక లో పని చేయుటకు తెలంగాణ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బ్యూరో ఇంచార్జ్ ,స్టాఫ్ రిపోర్టర్ లు ,నియోజకవర్గ రిపోర్టర్ లు , మండల రిపోర్టర్ లు గా పని చేయుటకు ఆసక్తి ఉన్న , అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్.
ఎడిటర్: డా. బి అనిల్ కుమార్
7702866885 , 9090606049
www.aksharavijetha.com
epaper.aksharavijetha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి :04 | సంచిక 335 | హైదరాబాద్ | సంపాదకులు బి అనిల్ కుమార్ | శుక్రవారం | 25-07-2025 | పేజీలు:12 | వెల:6.00 రూ

### భారతీయులను నియమించుకోవద్దు..

## టెక్ సంస్థలకు ట్రంప్ వార్నింగ్

మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ సంస్థలు భారతీయులను నియమించుకోవద్దన్న ట్రంప్

అమెరికన్లపై దృష్టిసారించాలని సూచన

లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిక

ఈ మేరకు నిన్న వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ కీలక వ్యాఖ్యలు

2 లో



అక్షరవిజేత,,డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ సంస్థలకు భారతీయులను నియమించుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. అమెరికన్లపై దృష్టిసారించాలని సూచించారు. లేనిపక్షంలో భారీ

## క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం

బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని మోదీ

చారిత్రక ఒప్పందంపై సంతకాలు

భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైందన్న మోదీ

అక్షరవిజేత,,డెస్క్:బ్రిటన్ తో కీలక వాణిజ్య ఒప్పందం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు. "ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్

2 లో




## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్

### ఐటీ అధికారుల సోదాలు

2 లో



సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను కొన్ని రోజుల క్రితం ఐటీ అధికారుల పరిశీలన

గురువారం ఐటీ అధికారుల సోదాలు

అక్షరవిజేత,మేడ్చల్: నియోజకవర్గంలోని కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను కొన్ని రోజుల

### ఎయిరిండియాకు డీజీసీఏ

## నాలుగు షోకాజ్ నోటీసులు

2 లో




విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తోన్న డీజీసీఏ

ఇందులో భాగంగా ఎయిరిండియాకు నాలుగు నోటీసులు

గత ఆరు నెలల కాలంలో తొమ్మిది నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించిన పౌరవిమానయాన శాఖ

## ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలి

### సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



అక్షరవిజేత,,ఢిల్లీ: తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు."లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలి" అని సీఎం రేవంత్ ఆదేశించారు.

## కేసీఆర్‌కు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్

2 లో

సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియో

అంతకుముందు తెలంగాణ భవన్‌లో పుట్టినరోజు వేడుకలు



## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం

2 లో



సీఎం చంద్రబాబుతో క్యూపీఐఏఐ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ

అమరావతిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు

ముందుకువచ్చిన క్యూపీఐఏఐ

అక్షరవిజేత,,డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా ఏపీ ప్రభుత్వంతో చేయి కలుపుతోంది. దీనిలో

## అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్

2 లో



## పాకిస్థాన్ కవ్వింపు చర్యలు.. 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

సరిహద్దుగుండా ఆయుధాలు, మత్తు పదార్థాలు దేశంలోకి పంపించేందుకు పాక్ కుట్ర

బుధవారం రాత్రి 5 డ్రోన్లను కూల్చివేసిన భారత్

గురువారం తెల్లవారుజామున మరో డ్రోన్ కూల్చివేత

2 లో



అక్షరవిజేత,,డెస్క్:పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది.ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు

## భారతీయులను నియమించుకోవద్దు..

# టెక్ సంస్థలకు ట్రంప్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా టెక్ కంపెనీల ప్రపంచవాద ధోరణిని ఆయన తీవ్రంగా విమర్శించారు. చాలామంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావనలో ఉన్నారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ సంస్థలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయని, తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని హెచ్చరించారు. “మన దేశంలోని భారీ టెక్ సంస్థలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ.. భారతీయ ఉద్యోగులను నియమించుకొంటూ.. ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపుతూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. అమెరికన్ల అవకాశాలను పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం చేయడం వంటివి జరిగాయి. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్ కంపెనీలు అమెరికా కోసమే. దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పని చేయాలి. మీరూ అదే చేయాలి. నేను కోరుకునేది కూడా అదే” అని ట్రంప్ అన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్

## ఐటీ అధికారుల సోదాలు

మొదటి పేజీ తరువాయి

క్రితం ఐటీ అధికారులు పరిశీలించారు. మళ్లీ గురువారం ఐటీ అధికారులు సోదాలు చేశారు. అనుమానాస్పందంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీల జరిగాయని ఐటీ అధికారులకి సమాచారం అందిన నేపథ్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించారు.ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఐటీ అధికారులు ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. ఈ దాడిలో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. గతంలో ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా రెండు రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు బీజేపీ నాయకులు చిత్రీకరించిన బ్యానర్‌లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఆమె నివాసంపై ఐటీ దాడులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.

ఐటీ సోదాలపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి వాఖ్యలు...

మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల విషయంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు ఇళ్లపై సోదాలు చేస్తున్న విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని అన్నారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవం లేదని మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

# క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి

సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం. 6 బ్రిటన్ వర్సిటీలు భారత్ లో క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి” అని వివరించారు. ఇక, పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. “తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలకు చోటు లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచ దేశాల మధ్య శాంతి పెంపొందించే విషయంలో భారత్–బ్రిటన్ కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణ వాదానికి కాలం కాదు%ౌ% ఇది శాంతికి సమయం” అని మోదీ స్పష్టం చేశారు. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపైనా ప్రధాని మోదీ స్పందించారు. “అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో బ్రిటన్ లోని ఎన్నారైలు కూడా ఉన్నారు. విమాన ప్రమాద మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నాను. ఎన్నారైలు భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు%ౌ% భారత్ కు రావాలని ఆయనను ఆహ్వానిస్తున్నాను” అని పేర్కొన్నారు.

# ఎయిరిండియాకు డీజీసీఏ నాలుగు షోకాజ్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

విమాన ప్రయాణాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం డీజీసీఏ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎయిరిండియాకు తాజాగా నాలుగు నోటీసులు జారీ చేసింది.క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, నిర్వహణ కార్యకలాపాలకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగినట్లు ఎయిరిండియా అంగీకరించినట్లు సమాచారం.భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి గత ఆరు నెలల్లో ఎయిరిండియాకు డీజీసీఏ తొమ్మిది షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ ఇటీవల రాజ్యసభకు తెలియజేసింది. ఉల్లంఘనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

# పాకిస్థాన్ కవ్వింపు చర్యలు.. 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్‌ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది.మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్‌ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి

అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపీఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది.ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపీఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరిస్తుందని భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు.వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది.క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపీఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# కేసీఆర్‌కు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

తన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ చేరుకున్న కేటీఆర్ తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. శైలిమ కూడా అత్తమామల పాదాలకు నమస్కరించారు.ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు కుమారుడికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు దీవించారు. కేసీఆర్ దంపతులకు కేటీఆర్ దంపతులు పాదాభివందనం చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారింది.

సీఎం సీఎం అంటూ నినాదాలు

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలి వచ్చి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కేటీఆర్ కారు దిగి తెలంగాణ భవన్‌లోకి వెళ్లే సమయంలో అభిమానులు, కార్యకర్తలు ‘సీఎం.. సీఎం’ అంటూ నినాదాలు చేశారు.

# అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్

మొదటి పేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం ఆ సంస్థకు చెందిన 100 మందికి పైగా పైలట్లు సిక్‌లీవ్ తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. గత నెల 12వ తేదీన ప్రమాదం సంభవించిన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాలుగు రోజుల వ్యవధిలో సెలవులు తీసుకున్న వారి సంఖ్య 112కు చేరుకుందని వెల్లడించింది.సిక్ లీవ్ తీసుకున్న వారిలో 51 మంది కెప్టెన్లు (పైలట్ ఇన్ కమాండ్), 61 మంది పైలట్లు (ఫస్ట్ ఆఫీసర్లు) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ లోక్‌సభకు తెలియజేశారు. 2023లో విమానయాన సంస్థలకు జారీ చేసిన నోటీసుల గురించి కూడా ఆయన లోక్‌సభకు వివరించారు.సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహించే సమయంలో మానసిక ఆరోగ్యాన్ని త్వరితగతిన అంచనా వేయడానికి అవసరమైన పద్ధతులు ఉండాలని ఆ నోటీసులలో పేర్కొన్నట్లు తెలిపారు. సమస్య తలెత్తినప్పుడు విమానయాన సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్లకు సహాయం చేయడానికి పీర్ సపోర్టు గ్రూపులను ఏర్పాటు చేయాలని ఆ సమయంలో సూచించినట్లు ఆయన తెలియజేశారు.

# మసీదు కమిటీ ఎన్నికల్లో మిర్జా మసూద్ అలీ బేగ్ ఘన విజయం



అక్షరవిజేత, నర్సంపేట :

నర్సంపేట పట్టణ మసీదు కమిటీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి ముస్లిం సమాజ భవిష్యత్ ను ప్రభావితం చేసే ఈ ఎన్నికల్లో స్థానిక ప్రజల ఉత్సాహభరితంగా పాల్గొనటం గమనార్హం.ఈ ఎన్నికల్లో మొత్తం 749 ఓట్లు పోలయ్యాయి వీటిలో 6 ఓట్లు తిరస్కరించబడి మంజూరైన ఓట్లు 743

ఈ ఓట్లలో మిర్జా మసూద్ అలీ బేగ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు ఆయనకు 444 ఓట్లు లభించాయి, విపక్ష అభ్యర్థికీ 290 ఓట్లు లభించాయి

మిర్జా మసూద్ అలీ బేగ్ 148 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం.ఈ విజయం మసూద్ అలీ బేగ్ నాయకత్వ నైపుణ్యాలను, సమాజానికి చేసిన సేవలను ప్రజలు గుర్తించి ఇచ్చిన మద్దతుగా పరిగణించవచ్చు ఎన్నికల అనంతరం ఆయన మద్దతుదారులు మసీద్ ప్రాంగణంలో విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసూద్ అలీ బేగ్ మాట్లాడుతూ ఇది నాపై ఉన్న మిమ్మల్ని నమ్మకం కాదు, మసీద్ పరిరక్షణ, అభివృద్ధి, మరియు ముస్లింల సమగ్ర సంక్షేమం పట్ల ప్రజల ఆకాంక్షకు నిదర్శనం ఈ బాధ్యతను నేను నిస్వార్థంగా నెరవేర్చుతాను, అని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, కమిటీ సభ్యులకు, మరియు శాంతియుతంగా సహకరించిన నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## ప్రభుత్వం ఏర్పాట్ లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయం.

అక్షర విజేత తల్లాడ:

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్ ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా తెలిపారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా




కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇస్తున్న చరిత్ర మాకే ఉందన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టులు మట్టా కుటుంబ సభ్యులన్నారు.. వాళ్ల సంక్షేమం విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.

# శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేర్ మున్సిపాలిటీలో శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా తోగుట వీర క్షత్రియ సంఘ సభ్యులు పూరు వెంకట రమణ,రంగం నరసింహ ఆహ్వానం మేరకు నేడు pjp క్యాంపు ఆవరణం ప్రక్కన గలశ్రీ చిన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించి,పూజలు నిర్వహించి, పెబ్బేరు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు. యాదవ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల సీనియర్ నాయకులు సత్యాన్నారాయణ, శ్రీనివాస్, గోపాల్, వెంకటేష్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు న్యాయం

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**ప్రజల మనిషి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగళి శేఖర్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని మంగళి శేఖర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగళి శేఖర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజల మనిషి అని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాడని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కె దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆశ చూపి ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేరని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేస్తున్నారని అన్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హయాములో భవిష్యత్తులో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# రైతులకు సన్న వడ్ల కు 500 బోనస్ వెంటనే చెల్లించాలి...

**మండల బిజెపి నాయకులు .**



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్.. రైతులు పండించిన సన్న వడ్ల కు ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. పూర్వ అధ్యక్షుడు కొన విట్టల్ లు పేర్కొన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్ డబ్బులు 500 రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం మూడు మాసాల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన సన్న వడ్లకు ప్రభుత్వం చెప్పిన విధంగా వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజేవైఎం అధ్యక్షుడు. బుగుడాల కృష్ణ.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# నీటి సమస్య కు మోక్షమెప్పుడు

- రైతు వేదికకు అందని నీరు
- మరుగుదొడ్లకు నీరు కరువు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, ఏఓలు




అక్షరవిజేత,తరిగొప్పుల :

ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు మనిషి జీవితంలో నీరు ఒక భాగం. నీరు లేకపోతే జీవ రాశుల మనుగడ కష్టం. అంత ప్రాధాన్యత కలిగిన నీరు కనీస అవసరాలకు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక కు నీటి సౌకర్యం లేకపోవడంతో సమావేశాలు నిర్వహిస్తున్న సమయంలో హాజరయ్యే అధికారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు వేదిక లోనే వ్యవసాయ శాఖ కార్యాలయం కొనసాగుతుంది.ఈ శాఖలో అందరు మహిళ ఏవోలు



కావడం గమనార్హం. ఈ మహిళా ఏవోలు భోజనం చేసి చేతులు శుభ్రం చేసుకోడానికి కూడా నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.రోజు మొత్తం కార్యాలయంలో ఉంటారు. ఒకవేళ టెయిలెట్ కు వెళ్ళాలి అంటే నీరు లేకపోవటం వల్ల చుట్టూ ప్రక్క ఇంటి వారి మరుగుదొడ్లను ఉపయోగించుకోవాల్సిన దుస్థితి దాపురించింది. రైతు వేదికకు అనుబంధం గా మరుగు దొడ్లు ఉన్నాయి. కానీ వాటికి నీటి సౌకర్యం కల్పించకపోవడం వలన సమస్య ఉత్పన్నమవుతుంది. అంతే కాకుండా నీరు లేక మరుగు దొడ్డి పై ఏర్పాటు చేసిన నీటి నిల్వ ట్యాంక్ కూడ ఖాళీగా ఉండటం వల్ల కోతులు ధ్వంసం చేశాయి. ఈ దుస్థితి కేవలం ఏవో లు అనే కాకుండా కార్యదర్శులు, అంగన్ వాడి సిబ్బంది, ఆశ సిబ్బంది, మహిళా సంఘాలు ఇలా అందరు మహిళలే అంతే కాకుండా వీరి సమావేశాలే రైతు వేదికలో ఎక్కువగా నిర్వహిస్తూ ఉంటారు.కావున స్థానిక కార్యదర్శి ఈ విషయం పై స్పందించి రైతు వేదికకు నీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ లేదా జీపీ పైప్ లైన్ నుండి నల్ల కనెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పిస్తూ మహిళల ఆత్మ గౌరవం కాపాడాలని మహిళలు కోరుకుంటున్నారు. అంతే కాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి రైతు వేదికకు నీరు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం అయి వాటికి కావాల్సిన సామాగ్రిని అందించి సహకారాన్ని అందించి నీటి సమస్య ను తీర్చాలని కోరుతున్నారు.




# కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీసు వద్ద గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి,టపాసుల పేలిచి,స్వీట్లు పంచి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయ స్వామి కృపతో ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని,రాబోయే రోజుల్లో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను మరింత అభివృద్ధిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మధుసూదనారావు మాజీ ఎంపీపీ శ్రీలత,అజారుద్దీన్,ఎడిపెల్లి అశోక్,గడ్డం మల్లారెడ్డి,రౌత్ రవి,దేవరాజాం,గడ్డం రాజేశం,అడువల సురేష్,సాంగ సత్తన్న,దొంతరపు శేఖర్,చిన్న దుర్గయ్య, స్వామి గౌడ,పోచమ్మల త్రినాధ్,ప్రవీణ్,కొంక నరసయ్య,బాలే సంజీవ్,దశరథం,రాజేందర్,రవీందర్ రియాజ్,అనిల్ రెడ్డి,అమీర్,సత్య రెడ్డి, మల్లారెడ్డి, మల్లేశం,సురేష్,చంద్రయ్య,శ్రీనివాస్,నగేష్,తిరుపతి,రమేష్,రాజమల్లు,రవి,కాంతయ్య,చందు,అరుణ్ నరశయ్య,మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# 16న ఇందూరు మీదుగా భారత్ గౌరవ్ ప్రత్యేక రైలు యాత్ర ప్రారంభం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇందూరు మీదుగా ఆగస్తు 16న భారత్ గౌరవ్ ప్రత్యేక యాత్ర రైలు ప్రారంభమవుతుందని ఐఆర్సీటిసి టూర్ అసిస్టెంట్ మేనేజర్పి పి.వి.వెంకటేశ్ తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 16న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి భారత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్ పంచ జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీని బక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యాత్రలో మహా కాళేశ్వర్, ఓంకారేశ్వర్ , త్రయంభకేశ్వర్, భీమశంకర్, గ్రివనేశ్వర్, పంచ జ్యోతిర్లింగ దర్శనంతో పాటు అంబేద్కర్ దీక్షా భూమి, జన్మభూమి కూడా దర్శించుకోవచ్చని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముథ్కేడ్,నాందేడ్, పూర్ణా మీదుగా ఉజ్జయని చేరుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ట్రైన్ యాత్రలో ఛార్జీలు పెద్దలకు ఒక్కరికి స్లీపర్ రూ.14,700, 3ఏసి రూ.22.900లు, 2ఏసి రూ.22,900 చొప్పున ఉంటుందని ఆయన వల్లడించారు. ఈ యాత్ర ప్యాకేజీలో ప్రయాణంలో రోజు మూడు పూటలా భోజన వసతి, రవాణా సౌకర్యాలు , ప్రతి కోచ్ లో ఐఆర్సిటి సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ ప్రత్యేక గౌరవ్ రైల్ యాత్ర ప్రయాణానికి సంబందించి ఇతర సమాచారం కోసం టూరిజం.కాబ్ లేదా 97013 60701, 92810 030711 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్ బాబు ఓర్సు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాప్తి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి



**ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ.డి.డి రిజిస్టరు, ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ రిజిస్టరు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణీ ఎ.ఎన్.సి నమోదు పక్కగా ఉండాలని సూచించారు. ప్రసవం రోజులు దగ్గరపడినప్పుడు ఆశావర్కర్లు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుచున్న సి. సెక్షన్ లు, అబార్షన్ల పై దృష్టి పెట్టి నియంత్రించాలని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు.

వాతావరణ పరిస్థితుల కారణంగా జలుబు, జ్వరంతో వచ్చే రోగులందరికీ డెంగ్యూ, మలేరియా వంటి రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వచ్చే జ్వరం కేసుల నివేదిక తీసుకొని వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోటలో గత సంవత్సరం డెంగ్యూ కేసులు ఎక్కువగా వచ్చాయని, వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రై డే రోజు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నీటి నిల్వ లేకుండా, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు.కొత్తకోట మున్సిపాలిటీలో బస్తీ దవాఖాన కొరకు భవనం చూడాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ ను ఆదేశించారు కొత్తకోట పెబ్బేరు జాతీయ రహదారి మిరాసపల్లి వద్ద మహిళా సంఘాల పెట్రోల్ బంక్ కు స్థల పరిశీలన మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయిస్తున్న నేపథ్యంలో కొత్తకోట పెబ్బేరు మధ్య మిరాస్ పల్లి వద్ద జాతీయ రహదారి పై మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు స్థలం పరిశీలించారు. జాతీయ రహదారి పై ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పెట్రోల్ బంక్ కు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వెంటనే డి.పి.ఆర్ సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి ఉమాదేవి ని ఆదేశించారు. పెద్దగూడెం గ్రామ శివారులో నడుస్తున్న జ్యోతిబా పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ జ్యోతి బా పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ సరైన వసతులు లేకపోవడమే కాకుండా అధికంగా అద్దె చెల్లిస్తుండటంతో వనపర్తి పట్టణం నాగవరం పరిధిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వై.టి.సి ) భవనానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్డీఓ ను సూచించారు.జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, పి.డి. డి ఆర్ డి ఓ ఉమాదేవి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లొళ్ళ శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో గురువారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆ తర్వాత గర్ల్స్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, మైనార్టీ స్కూల్ విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రామిరెడ్డి, వైస్ చైర్మన్ అంజయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ , మండల యూత్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ధరూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చంద్రమౌళి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సుధాకర్ గౌడ్,యాత్రా గౌడ్, చిన్నయ గౌడ్,భింశేన్, కే.మహేష్,చాన్, పి మహేశ్, నజిమ్, హాఫ్సర్ ఖాన్, రహీమాత్ తుల్ల ఖాన్, సి. లక్ష్మణ్ ,బలరాజ్ నాయక్, చెక్కా విజయ్,చాకలి లక్ష్మయ్య,శషిదర్ రెడ్డి ,వంశీకృష్ణ,రాజు, వెంకట్, సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

**టీ.ఎస్.యూటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**

**డి.సత్యానంద్ డిమాండ్**



అక్షర విజేత, ఏర్గట్ల : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం మూడు దశల పోరాటాల్లో భాగంగా గురువారం భోజన విరామ సమయంలో ఏర్గట్ల మండల తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించారు. విద్యా, ఉ పాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జిఒ 25ను సవరించాలని, ఉ పాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఎలను సత్వరమే విడుదల చేయాలని, పి. అర్.సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు పి.గణేష్, మండల ప్రధాన కార్యదర్శి బి.శంకర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్వో కు వినతి పత్రం.!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ద్వారా ప్రభుత్వానికి వెంటనే పిఆర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ డి ఏ మరియు బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, డీఎస్సీ 2003 వారికి ఓ పి ఎస్ అమలు చేయాలని అదేవిధంగా సామాగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మెకాల వేతనాలు వెంటనే చెల్లించాలని మినిమం టైం స్కేల్ అమలు చేయాలి అని బదిలీలు పదోన్నతులు కల్పించి, 10000 పిఎస్ హెచ్ఎం ప్రమోషన్స్ కల్పించాలని వినతి పత్రంలో ఎమ్మార్వో కమలాద్రి చారి కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టి పి టి ఎఫ్ మరియు యూటీఎఫ్ బాధ్యులు నారాయణ గౌడ్, కనకరాజు, వి సంతోష్ కుమార్ గుప్తా, రాజేంద్రప్రసాద్, కే శ్రీనివాస్, చక్రు సింగ్, సింహం శ్రీనివాస్ ,ప్రసాద్, జీవరత్నం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు బస్టాండ్ లో మట్టి కోట్టించి గుంతలు బూర్చిన కాంగ్రెస్ నాయకులు





అక్షర విజేత పెబ్బేరు

పెబ్బేరుఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మట్టి గుంతలు ఉన్నాయని ఆర్టీసీ కంట్రోలర్ రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకురాగా తక్షణమే పెబ్బేరు మున్సిపల్ కమిషనర్.తో మాట్లాడి బస్టాండ్ లో ఉన్న మట్టి గుంతలకు కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి మట్టి పూడిక చేయించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెగారెడ్డి చొరవతో అతి తొందరలో రాష్ట్రా రవాణా శాఖ మంత్రితో పెబ్బేరు బస్టాండ్ లో సీసీ బెడ్ పూర్తి చేయిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేస్ సాగర్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, వెంకట రాములు, మున్సిపల్ అధికారి యోగేష్ మున్సిపల్ మేస్త్రి రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల్ దామరకుంట గ్రామానికి చెందిన ఎరుకల కనకయ్య అనారోగ్యంతో శుక్రవారం రోజు ఉదయం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి మండల ఉపాధ్యక్షులు రాజబోయిన కొమురయ్య మాజీ ఎంపీటీసీ రాజబోయిన నరసింహులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేలపల్లి వెంకటేష్,బోయిని రాజు, చిరబోయిన నర్సింలు, ఆంజనేయులు, పైతరి అశోక్, మారబోయిన మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# గరిడేపల్లి మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

అక్షర విజేత గరిడేపల్లి

తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ మంత్రివర్యులు, తెలంగాణ అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినంపురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారం హుజూర్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకటరెడ్డి గరిడేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నికార్సైన నేత, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.మండల పార్టీ అధ్యక్షులు, గుగూలోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ–మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అదేవిధంగా ఐటీ రంగా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాడని పార్టీ కార్యకర్తకి ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా





తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కడియం సప్న వెంకట్ రెడ్డి , రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీహరి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు మహిళా నాయకురాలు కడియం స్వప్న , మేకల శోభన్ బాబు కడియం నల్లిని వెంకట రెడ్డి బొలిశెట్టి సుధీర్ గాలి రామకృష్ణ కుసుమ శ్రీనివాస్ రెడ్డి , కుసుమ శ్రీనివాస్ రెడ్డి మన్సూర్ అలీ మీసాల వెంకన్న మండల నాగేశ్వరరావు బెక్కం విజయ్ నల్లపాటి భాస్కర్ బానోతు వెంకటేశ్వర్ పెండెం వీరయ్య గౌడ్ హేమ్లా నాయక్ రేవూరి వీరస్వామి , ప్రధాన సైదులు , నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు మేకల వెంకటేశ్వర్లు పెండెం వీరస్వామి ముంగి అచ్చయ్య పిల్లి అంజయ్య కానుగు నగేష్ భోగాల నిరంజన్ రెడ్డి ఎస్ కే రాజమౌళి వినోద్ , గుడిపాంగు శ్రీను ఎస్.కె గులామ్ బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుందరగిరి, చిగురుమామిడి గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

అక్షర విజేత:చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చిగురుమామిడి, సుందరగిరి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులుగా గొల్లపెల్లి సదాచారి ప్రధాన కార్యదర్శిగా అనోజు జనార్ధన్ ఉపాధ్యక్షుడిగా అణువోజు చిరంజీవి కోశాధికారిగా వడ్లూరి నరేష్లతోపాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే సుందరగిరి గ్రామ శాఖ విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షునిగా కందుకూరి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా రామోజీ ఆంజనేయులు ఉపాధ్యక్షులుగా శ్రీరామోజు రాములు కోశాధికారిగా





సిలుమోజు శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రామోజు చంద్రమౌళి రామోజీ కృష్ణమాచారి సిలుమోజు రాజ్ కుమార్ సిలుమోజు విష్ణువర్ధన్ కందుకూరి లక్ష్మణ్ కందుకూరి ఈశ్వరయ్య రామోజీ కార్తీక్ పోలోజు సదాచారి వడ్లూరి కుమారస్వామి పోలోజు స్వతంత్ర చారి గొల్లపల్లి తిరుపతయ్య చొప్పదండి సుధాకర్ అనువోజు బాలకృష్ణ చారి అనువోజు వెంకటరమణ పోలోజు వెంకటరమణ గుగ్గిళ్ళ వేణుమాధవ్ మూర్తి శ్రీనివాస్ గొల్లపల్లి శ్రీనివాస్ వడ్లూరి కనకచారి చొప్పదండి శ్రీనివాస్ చొప్పదండి సూర్య ప్రకాష్ వల్లూరి రాజయ్య అనువోజు రాములు అనువోజు కుమారస్వామి అనువోజు ఇంద్రయ్య విశ్వనాథం సత్యనారాయణ పోలోజు అంజవ్వ పోలోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చిగురుమామిడి గడ్డమీద కాషాయ జెండా ఎగరవేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికల కు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ కుమార్**

అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలోని సింధు ఫంక్షన్ హాల్ లో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆద్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దూర్శెట్టి సంపత్ కుమార్ హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో చిగురుమామిడి మండలం ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలతో పాటు మెజారటి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలతో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలచి చిగురుమామిడి గడ్డమీద కాషాయ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడూ వచ్చిన పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు.సంవత్సరం గడవకముందే ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫమలైందని ఇందిరమ్మ ఇల్లు తమ పార్టీ కార్యకర్తలకు ఇచ్చి చేతులుదులుపుకొందన్నారు.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అటకెక్కించారన్నారు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అర్హులైన యువకులకు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్,తాజా మాజీ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ బుధర్తి మహేందర్ ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ



చంద్రయ్య,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,గర్ధస సతీష్,కంది శంకర్,భీమర లక్ష్మణ్,బుర్ర శ్రీనివాస్,గందే చిరంజీవి, ఐలపాక సాగర్,నక్క రాజేందర్ ,నడిగొట్టు కిరణ్ కాసాని సతీష్ ,పడాల శ్రీనివాస్ పెండ్యాల రాజేందర్, గట్టు సంపత్ పెసరీ హరీష్,బూత్ అధ్యక్షులు శ్యామకుర శేఖర్ రెడ్డి, దొంత కర్ణకర్ బొల్లి సాయి, కయ్యం రజనీకాంత్, బుస చందు, బరిగేల మోహన్, జూపాక రాకేష్ ,ఆరేళ్ల శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్ రెడ్డి, సిద్దెంకీ అనిల్, మిడిదొడ్డి ప్రశాంత్, పొత్తరవేని ఈశ్వర్, నమిలికొండా ప్రశాంత్ ,పైసా రాజశేఖర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# పీఎంజి యువసేన ఆధ్వర్యంలో.!! జనహృదయనేత కేటీఆర్ జన్మదినం సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!



అక్షర విజేత ,శివంపేట.



జనం మెచ్చిన నేత, జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడు. అణువణువునా చైతన్యం అడుగడుగునా పోరాటం పదేళ్లలో తెలంగాణ ప్రగతిని పరుగులు పెట్టించిన యువ సారథ్యం. నవతరానికి మార్గదర్శి బంగారు తెలంగాణ దిక్సూచి యంగ్ డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో భగలాముఖి శక్తిపీఠం పురోహితులు శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పీఎంజియువసేన ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పి ఎం జి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయవల్ల బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నత పదవులు పొందాలని, ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ హెచ్.పి పెట్రోల్ పంప్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

**నీళ్ల పెట్రోల్ పోసి వినియోగదారుల బండ్లు పాడు చేస్తున్న బంకుపై చర్యలు తీసుకోవాలి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

నీళ్ల పెట్రోల్ పోసి వినియోగదారుల బండ్లు పాడు చేస్తున్న బంకుపై చర్యలు తీసుకోవాలి అని జెలమోని రవీందర్ ముదిరాజ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో శేరిగూడ పవన్ ఎహ్.పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోసుకుంటే అందులో నీళ్లు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ కు వినియోగదారుడు జెలమోని రవీందర్ ముదిరాజ్ గురువారం ఫిర్యాదు చేశారు. గత రెండు రోజుల క్రితమే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో వినియోగదారుడు రవీందర్ ఫిర్యాదు చేశారు. కల్తీ పెట్రోల్ వల్ల, తమ బైక్ ఇంజన్ పాడైందని ఆవేదన వ్యక్తం చేసిన వినియోగదారుడు, అధికారులు పట్టించుకుని పెట్రోల్ పంపును వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కారు ఢీకొనడంతో భార్యాభర్తలకు గాయాలు



అక్షర విజేత, చొప్పదండి

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గడుగు లచ్చయ్య దంపతులు గురువారం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన కారు వేగంగా వచ్చి దీంతో ఇరువురి తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి గమనించిన స్థానికులువెంటనే చికిత్స కొరకు కరీంనగర్ఆసుపత్రికి తరలించారు ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని అందువల్ల కేసు నమోదు చేయలేదని స్థానిక పట్టణ పోలీసులు తెలిపారు తెలిపారు

అక్షర విజేత
తెలుగు జాతీయ దినపత్రిక
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# మూడు నెలల్లో నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇవ్వాలి

- ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ డెడ్ లైన్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు డబుల్ ఇండ్లు మరమ్మతు చేసి పంపిణి చేస్తామని సిం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చేయకపోతే నిరుపేద లబ్ధిదారులతో కలిసి నిరాహార దీక్షకు దిగుతామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా హౌసింగ్ మంత్రి పొంగులేటి వైఖరి దున్నపోతు మీద వర్షం పడ్డట్టు ఉందని ఏద్దేవా చేసారు. పొంగులేటి "మీరు సమీక్షలు మాత్రమే చేస్తారా? గరిబోనికి నిజంగా ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఎందుకంటే. గత కొంతకాలంగా చూస్తుంటే, మంత్రి సమీక్షలు నిర్వహిస్తూ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రస్థావించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ లకు పోగులేటి ఇచ్చిన హామీలను గుర్తు చేసారు. గత ఏడాది కలెక్టర్, అధికారులతో సమీక్ష చేసి "దసరాకే ఇళ్లు ఇస్తాం" అన్నారు, అయితే ఇప్పుడు గడువు దాటి మరో దసరా దాటుతోందని అయినా %-% నిరుపేదల ఎదురుచూపులు తప్పడంలేదని ఇళ్లకు మాత్రం మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు "ఏటా 3,500 ఇళ్లు" ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతుందని ఎన్ని ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశాలు జరిగాయో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వం "సొంత జాగా ఉన్నవాళ్లకే ఇల్లు" అంటున్నారు. అర్బన్ ఏరియాలో ఒక కార్మికుడికి, ఒక ఆటో డ్రైవర్‌కి గజం జాగా దొరుకుతుందా? దొరకదనే విషయం ప్రభుత్వం అంగీకరించాలన్నారు. మీ పార్టీకి మిత్రపక్షమైన బిఆర్ఎస్ నేతలు, ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, చివరికి చెరువులు కూడా వదిలిపెట్టలేదని, అయితే గరీబోళ్లు ఇప్పుడు గజం జాగా ఎక్కడి నుంచి తేవాలన్నారు. మొదటి విడతలో జాగా ఉన్నవాళ్లతో పాటు లేనివాళ్లకు ఇళ్ళ నిర్మించి 3500 భర్తీ చేయాలన్నారు. ఇళ్లు ఇస్తే %-% రెండో విడతలో జాగా లేని అర్హులకు ప్రభుత్వం కట్టించి ఇళ్లు ఇవ్వాలి. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి. డెడ్‌లైన్: మూడునెలల్లో ఇండ్ల మరమ్మతులు పూర్తి చేసి, లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలి. జరగకపోతే %-% లబ్ధిదారులతో కలిసి నేను ఉద్యమానికి దిగుతామని అన్నారు. మా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇళ్లు ఇస్తోంది.కేంద్రం వాటా కలిపి ఇస్తున్న ఇండ్లపై ప్రధాని గారి పేరు, ఫోటో ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోళ్ల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తాండలో జరిగిన వీధి కుక్కల దాడిపై విచారణ.!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గిరిజన తండా అయిన రుప్ల తండాలో జరిగిన వీధి కుక్కల దాడిలో మూడేళ్ల వయసుగల చిన్నారుడు నితిన్ మరణించాడు. మరియు 25 మంది గాయపడిన ఘటనపై అక్షర విజేత పత్రిక మరియు ఇతర పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి. మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పశు వైద్య సిబ్బంది, రుప్లతాండాలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యురాలు సాయి సౌమ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కుక్కల దాడిలో చనిపోతే చైల్డ్ డెత్‌ఎడిటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం తండావాసులతో మాట్లాడి కుక్కల దాడి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లా ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు అని రుప్లతాండవాసులు కోరారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు,యువతకు ఆదర్శప్రాయుడు భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జర్నలిస్టుల ఫోరం పోస్టర్ ఆవిష్కరించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



అక్షర విజేత, పరకాల/ హనుమకొండ
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో.. ఆగస్టు 12వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర సమావేశ కార్యక్రమం పోస్టర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 12న జరిగే సమావేశం పోస్టర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెండెల సుమన్, మాదిగ జర్నలిస్టుల ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు చందల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, నడి కూడా మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్క సతీష్, జిల్లా నాయకులు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా కట్టమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ మాజీ మంత్రి కల్వకుంట్ల తరకరమరావు (కేటీఆర్) జన్మదిన సందర్భంగా ఇబ్రహీంపట్నం కట్ట మైసమ్మ తల్లికి ప్రతేక్య పూజలు నిర్వయించిన బిఆర్ఎస్వి, బంటి యూత్ ఫోర్స్ అధ్యక్షులు మడుపు శివసాయి, మంచాల మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు అగొత్తు బొట్టు ప్రవీణ్ నాయక్, చింతకింది వీరేష్, యువజన విభాగం నియోజకవర్గం ప్రచార కార్యదర్శి, కొత్త గణేష్ గౌడ్, నియోజకవర్గం యువజన విభాగం ప్రచార కార్యదర్శి, గుర్జాని రాఘవేందర్ గౌడ్, గరిగే మణికంఠ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు మడుపు శివాజీ, మంగళ్ పల్లి శివ యాదవ్, జమల్పూర్ ముకేశ్, మడుపు శ్రీకేష్ (సన్నీ), రంగోలి అరుణ్ గౌడ్ (బన్నీ), బస్వాపురం చందు, అగొత్తు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లి గల్లి వాడవాడలో డ్రైనేజ్ డ్రైవ్

- పనులలో నిమగ్నమైన మున్సిపల్ అధికారులు, సిబ్బంది
- హర్షం వ్యక్తం చేస్తున్న గల్లి గల్లి వాడ వాడ ప్రజలు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గల్లి గల్లీ , వాడవాడలో డ్రైనేజ్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది నగరంలో పేరుకుపోయిన చెత్తాచెదరాన్ని తొలగిస్తూ శుభ్రతను పాటించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలోనే గ్రామాలతో పాటు మున్సిపల్ కార్యాలయం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి శుభ్రత పాటించాలని ఒక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విషయం అందరికి తెలిసిందే. దీంతో నగరం మున్సిపల్




కార్పొరేషన్ అధికారులు సిబ్బంది చెత్తాచెదరని తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని చెత్తాచెదరంతో పాటు ఫాగింగ్ కార్యక్రమం ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా చెత్తాచెదరని తొలగించేందుకు ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన వాహనంలో నగర ప్రజలు సద్వానియోగం చేసుకోవాలని ప్రజలను సంబంధిత అధికారులు సిబ్బంది కోరారు. నగరంలో ఏ ఒక్కరు కూడా అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు తెలియజేస్తున్నారు. నగరంలోని మురికి కాలువలు చెత్తాచెదరంతో కూరుకుపోకుండా దృష్టి సారించినందుకు గల్లిగల్లి వాడవాడలోని ప్రజలు మున్సిపల్ సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తూ జై జై లు పలుతున్నారు. అదేవిధంగా నగరంలోని ఎక్కడైనా చెత్తాచెదరంతో పాటు మురికి కాలువల సమస్య తలెత్తిన మరుక్షణమే మున్సిపల్ అధికారులకు సిబ్బంది దృష్టికి తీసుకువచ్చేవిధంగా సహకరించాలని వారు కోరుతున్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే తక్షణమే మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి క్లీన్ నగరం తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వారు సూచిస్తున్నారు.

# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51 లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున, లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల వారీగా రెండు రోజులలో నిర్దేశిత లక్ష్యాలకు మించి మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో వన మహోత్సవం లక్ష్య సాధన జరగాలని అన్నారు. ఇంటి అవసరాల కోసం మొక్కలు తీసుకెళ్లిన వారు కూడా వారివారి ఇళ్ల ఆవరణలో 24 గంటల లోపు మొక్కలు నాటేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ప్రజలు సమాచారం అందించవచ్చని, 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం స్వీకరిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను జిల్లాలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల సమకూరే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాలు, కోతుల బెడద లేకపోవడం వంటి అంశాలను రైతులకు సూచించాలని అన్నారు. జిల్లాలో 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాల్సి ఉండగా, 1242 ఎకరాలలో మాత్రమే ఈ పంట సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మిగతా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి ప్రబలితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఇదిలాఉండగా, అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, పీ. హెచ్.సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఈనెల 26న లీగల్ సర్వీసెస్ సెల్ అథారిటీస్ ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు

### – ఏర్గట్ల మండల ఎంపిడిఓ వెంకటేశ్వర్లు

అక్షర విజేత, ఏర్గట్ల : ఈనెల 26న శనివారం ఎర్గట్ల మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవ అథారిటీస్ నిజామాబాద్ మండల న్యాయ సేవ అథారిటీస్ ఆర్మూర్ లీగల్ సర్వీసెస్ చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఏర్గట్ల మండల ఎంపిడిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి నిజామాబాద్ ఆర్మూర్ సివిల్ జడ్జి , సిపి నిజామాబాద్ ఇతర జడ్జీలు హాజరవుతారని, ఈ కార్యక్రమానికి మండలంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల వీడిసి సభ్యులు, ఆశ వర్కర్లలు, అంగనవాడి టీచర్స్, మండలంలోని ఉద్యోగస్తులందరూ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామపంచాయతీ కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది , ఐకెపి సిబ్బంది, స్వయం సహాయక గ్రూప్ సభ్యులు, గ్రూప్ లీడర్లు, మహిళా సభ్యులు, వికలాంగుల సభ్యులు, మండల పరిషత్ సిబ్బంది తహశీల్ ఆఫీస్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది, పత్రిక మిత్రులు అందరూ హాజరు కావాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక పి.ఏ.సిఎస్.కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో టామ్ టామ్ ద్వారా, మైకుల ద్వారా ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని తెలిపారు.

# ఏర్గట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్మూర్ ఏసిపి




అక్షరవిజేత, ఏర్గట్ల : ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జె.వెంకటేశ్వర రెడ్డి ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. తర్వాత స్టేషన్‌లో ఉన్న రికార్డులు, కేసు డైరీలు, నిత్య కార్యకలాపాల నమోదులుతదితరాలను పరిశీలించారు. నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి సూచనలు, మార్గదర్శకాలు అందించారు. పోలీసు సిబ్బంది శ్రద్ధతో విధులను నిర్వహించాలని, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని, గ్రామాలలో నిఘా పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సీ.ఐ పొన్నం సత్యనారాయణ, ఎస్ఐ పి.రాజేశ్వర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత:చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ భవిష్యత్తు నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో పాటు సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి,మాజీ రైతు బంధు జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మండల మాజీ రైతు బంధు సభ్యులు పెనుకుల తిరుపతి,మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీళ్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, ముప్పిడి వెంకట నర్సింహా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, శ్యామకూర సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, కత్తుల రమేష్, బుర్ర తిరుపతి,నాగేల్లి రాజిరెడ్డి, నాయకులు ముస్కుల కృష్ణా రెడ్డి,గోగురి కృష్ణా రెడ్డి,కంప అశోక్, ఐలయ్య, సంపత్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**వ్యవసాయ,రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు**




అక్షర విజేత:చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో మండల పరిధిలో ఉన్న కోళ్ల దాణా ఇతర పరిశ్రమలలో,యూరియా వ్యవసాయేతర వినియోగం ఏమైనా జరుగుతుంద అని పరిశ్రమలలో రెవెన్యూ పోలీస్ వ్యవసాయ సంయుక్త శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న పిర్యాదు నేపథ్యంలో చిగురుమామిడి పరిధిలోగల కోళ్ల దాణా గోదాములు గ్రానైట్ పరిశ్రమలను సందర్శించడం జరిగిందన్నారు ఈ సందర్శనల్లో ఎక్కడ కూడా ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగిందనీ తెలిపారు.అదేవిధంగా ఇకపైన కూడా ఎలాంటి యూరియా నిలువలు ఉంచరాదనీ సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎస్.ఐ సాయి కృష్ణ మండల వ్యవసాయ అధికారి రమ్య శ్రీ, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ పైన ఇస్తున్న యూరియా ను ఎరువుల్ని రైతులు పంటలకు మాత్రమే తగిన మోతాదుల్లో వాడుతూ భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులను కోరారు.

# 1000 మహిళలకు చీరలు - 200 డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయినిపల్లి 119 డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేద మహిళలకు 1000 చీరలను పంపిణీ చేశారు. అంతేకాక, బోయినిపల్లి డివిజన్‌లోని క్యాబ్ డ్రైవర్లు మరియు స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీగా రూ.15 లక్షల వరకు బీమా కలిగిన కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, గడ్డం నర్సింగ్ రావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, ఖదీర్ భాయ్, మహిళా అధ్యక్షురాలు లలిత, తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళా శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.








# అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు!

**భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం!!**
**భక్తులకు అన్నదానం నిర్వహించిన స్థలదాతలు**
**పబ్బ రమేష్ గుప్త - స్వరూప రాణి కుటుంబసభ్యులు!!!**



అక్షర విజేత ,శివంపేట.
దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్బంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. అమ్మవారి ప్రత్యేక పూజలలో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప దంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త – స్వాతి దంపతులు,

**పబ్బ స్వరూప రాణి,రమేష్ గుప్త కుటుంబసభ్యులు అన్నదానం..**

అమావాస్య పర్వదినం సందర్బంగా అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప, పబ్బ మహేష్ గుప్త – స్వాతి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల గ్రామస్తులు, మరియు శ్రీ భగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, ఏర్గట్ల : మండల కేంద్రంలో బి.అర్.ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి లాంగ్ లైవ్ కేటీఆర్ అంటూ స్వీట్లు పంచి పార్టీ యువ నాయకుడి వేడుక నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంలో రానున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని, కేటీఆర్ మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 150 డివిజన్
## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కార్యాచరణ



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
150 డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ మరియు అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో గతకొన్ని రోజులుగా వస్తున్న డ్రైనేజీ సమస్యలపై స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక చొరవ చూపి సంబంధిత అధికారులతో కృషి చేస్తున్నారు. బుధవారం హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ప్రధాన కార్యాలయంలో అధికారులు కలిసి సమస్యను వివరించగా, గురువారం డైరెక్టర్ ఆపరేషన్-1 అమరేందర్ సూచనల మేరకు, జిఎం వినోద్ మరియు డీజీఎం విద్యాసాగర్ కార్పొరేటర్ కార్యాలయానికి వచ్చి సమస్యపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.అనంతరం, వారంతా కలిసి డైరెక్టర్ ఆపరేషన్-1 అమరేందర్ ని మళ్లీ కలిసి పూర్తి వివరాలతో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కావలసిన నిధుల శాంక్షన్ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొంటాం దీపిక మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై నేను అధికారులను పిలిచి ప్రత్యక్షంగా చర్చలు జరుపుతున్నాను, టీచర్స్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం తీసుకురాగలమని ఆశిస్తున్నాను, ప్రజల సహకారం తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందనీ అన్నారు.

## కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను తొలగించాలి




అక్షర విజేత గరిడేపల్లి
గరిడేపల్లి మండలం సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం)టౌన్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను ఉపసంహరించాలని లేకుంటే రాబోయే రోజుల్లోకార్మికులంతా ఏకతాటిపై నిలబడి మరో దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధంగా కావాలి అని పిలుపునిచ్చారు . కార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని1979 వలస కార్మిక చట్టాన్ని. 1996 కేంద్ర చట్టాన్ని. రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును మార్పులు చేయకుండా అమలు చేయాలని. గత ప్రభుత్వం కార్మికులకు ఇస్తానన్న మోటార్ సైకిల్ ఇవ్వాలని వారు కోరారు.ఆగస్టు ఒకటో తారీకు జరగబోయే మండల మహాసభను భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఎన్నికల్లో సత్తచాటుదాం

### తెలంగాణ గడ్డమీద గులాబి జెండా రెప రెప లాడాలి
### అమలుకాని హామీలతో ప్రజలు ఆగం..
### మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం



అక్షర విజేత గజ్వేల్:
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అభివృద్ధి ఖతమైందని, తెలంగాణను బతుకుల గతుకుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్,మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పనుల్లేకుండా, అభివృద్ధి లేక అల్లాడుతున్నారన్నారు. 30 పైసల అభివృద్ధి చేసి.. 70 పైసల అభివృద్ధి ఎగ్గొట్టిన మహోన్నత వ్యక్తి సీఎం రేవంత్రెడ్డి అంటూ విమర్శించారు.కేవలం 18 నెలల్లోనే మాటలే తప్ప అభివృద్ధి ఏ మాత్రం మార్పు లేదు అని సీన్ రివర్స్ అయ్యిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్లు రావడం లేదని, 20 నెలల్లో కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వక పోగా రెండు లక్షల పింఛన్లు ఆయా కారణాలతో కట్ చేశారన్నారు. 20 నెలల్లో రెండు నెలల పించన్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో చెత్తబండ్లకు తాళాలు వేశారని, చెత్త ఎత్తే పరిస్థితి ఎక్కడా లేదన్నారు. నాలుగు విడతల్లో రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గతంలో కరోనా వచ్చినా ఎమ్మెల్యేలు, ఉద్యోగాల జీతాలు ఆగాయి కానీ రైతు బంధు ఆగలేదన్నారు. ప్రస్తుతం రెండు రైతు బంధులు ఎగ్గొట్టారని కేసీఆర్ నాట్లకు రైతుబందు ఇస్తే రేవంత్ ఓట్లకు ఇస్తున్నాడన్నారు. జిల్లాలోని 26 మండలాల్లో మెజారిటీ స్థాయిలో గెలవాల్సిన అవసరం ఉందనీ అందరూ కలిసి ఒక కుటుంబంగా పని చేయాలన్నారు. ఆత్మ విశ్వాసం ఉండాలి కానీ ,అతి విశ్వాసం ఉండకూడదని తెలిపారు.తెలంగాణ ఎట్లుండె తెలంగాణ, ఎట్లయ్యిందో అనేది ప్రజలకు బాగా అర్థం అయ్యేటట్టు ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మనపై ఉందన్నారు.,గ్రామాల్లో కనీసం చెత్త ఎత్తెటోళ్లు లేరు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదని, కాని రకరకాల కారణాలు చెప్పి 2లక్షల పింఛన్లు కాట్ చేశాడని తెలిపారు. యూరియా కోసం పాస్ పుస్తకాలు, చెప్పులు లైన్లో పెట్టాల్సిన దుస్థితి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేసిందన్నారు. ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనొచ్చని నాడు చంద్రబాబు అన్నాడని.. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలో ఎకరం అమ్మితే, ఆంధ్రాలో పది ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందన్నారు. కానీ ఇప్పుడు రేవంత్ సీఎం అయ్యాక సీన్ మళ్లా రివర్స్ అయ్యిందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 499 గ్రామ పంచాయితీలో దాదాపు 400 లకు పైగా సర్పంచ్ లు గెలుపే లక్ష్యంగా ప్రతి బి అర్ ఎస్ పార్టీ నాయకుడు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. మండలలో ఉన్న అన్ని గ్రామాల్లోజడ్పీటీసీ, ఎంపిటిసి లను,సర్పంచ్ లను గెలిపించుకునే బాధ్యత మన బిఅర్ ఎస్ పార్టీ పార్టీ నాయకుడిపై ఉందన్నారు.

## ఈనెల 26న తిరుపతిలో నేషనల్ సెమినార్ కు కన్స్యూమర్ రాష్ట్ర ప్రతినిధుల రాక







అక్షర విజేత, బాల్కొండ : ఈనెల 26న తిరుపతిలో జరిగే నేషనల్ సెమినార్ కు కన్స్యూమర్ రైట్స్ అండ్ ఇట్ అండ్ ఫుడ్ సదస్సుకు రాష్ట్ర ప్రతినిధులు, జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారని ఏ.ఐ.సీ.డబ్ల్యూ.సీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు సీసీఐ. నేషనల్ చైర్మన్ డాక్టర్ అనంత శర్మ, ఏఐసీడబ్ల్యుసి, జాతీయ చైర్మన్ విఖ్యాత్ సేనై అధ్యక్షతన జరిగే సెమినార్ లో రాష్ట్ర నాయకులతోపాటు జాతీయ నాయకుడు సాంబారాజు చక్రపాణి, సీసీఐ నేషనల్ జనరల్ సెక్రెటరీ, మొగిలిచర్ల సుదర్శన్, సిసిసి సౌత్ జనరల్ సెక్రెటరీ, అలాగే రాష్ట్ర నాయకులు ఏసిడబ్ల్యూసి తెలంగాణ జనరల్ సెక్రెటరీ రాజుల రామనాథం, సిసిఐ తెలంగాణ జనరల్ సెక్రెటరీ సందు, ప్రవీణ్ పాల్గొనున్నారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో వస్తువు సేవల నాణ్యత, బంగారు వెండి ఆభరణాలపై ఆల్ మార్కింగ్ విధానంతోపాటు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా పరిష్కరించాలి, వినియోగదారుల సంఘాలు నిర్వహించే ఫిర్యాదుల పరిష్కారం, వినియోగదారుల కమిషన్ (వినియోగదారుల కోర్టు)ల ప్రాధాన్యతలు తదితర విషయాలపై వినియోగదాల సమైక్య ఈ సదస్సులో వివరించడం జరుగుతుందని వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఈ సెమినార్ లో వివరించడం జరుగుతుందని తెలిపారు.

## మోడల్ పాఠశాల ను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు

### పాఠశాలలో మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయాలి



అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల రోడ్డును వెంటనే నిర్మించాలని పాఠశాలలోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డిఆధ్వర్యంలో నాయకుల బృందం మోడల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులున్న మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు పని చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బాలికల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ఈ పరిస్థితి ఉందని విమర్శించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డుకు శిలాఫలకం వేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.కేవలం శిలపలకాలికే కాంగ్రెస్ప్రభుత్వంపరిమితమవుతుందనిఆరోపించారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్స్పందించిరోడ్డునునిర్మించడంతోపాటుపాఠశాలలోనిమరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి విద్యార్థులకు వినియోగంలోకి వచ్చేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.స్పందించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, గణపురం మాజీ పీ ఏ సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, పిన్నింటి శ్రీనివాసరావు,కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,చాడ క్రిస్టసామి,గండు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక ఎన్నికలలో బిజెపి వైపు ప్రజల చూపు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత,చొప్పదండి
కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమర్థ విధానాలతో విసిగిపోయిన ప్రజలు స్థానిక సంస్థల్లో నీతివంతమైన పాలన కోసం బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, భీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని ఒక సమావేశ మందిరం లో బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాపు (కార్యశాల ) లో ఆయన మాట్లాడుతూ 2019 లో చొప్పదండిలో కాంగ్రెస్కు ఒక ఎంపిటిసి స్థానం టిఆర్ఎస్ కు రెండు ఎంపీటీసీ స్థానాలు బిజెపికి నాలుగు ఎంపీటీసీ స్థానాలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేషమైనటువంటి సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశారని రిజర్వేషన్లు ఏది వచ్చినప్పటికీ కమలం పువ్వు గుర్తును గెలిపించడానికి కార్యకర్తలు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీలో పూర్తిగా విఫలమైందని మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తానని , వ్యవసాయ కూలీలకు 12000 వంటి అనేక హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని భవిష్యత్తులో కూడా ఏ ఒక్క హామీ అమలు చేసే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని ప్రజలు కాంగ్రెస్ పై విశ్వాసం కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.గ్రామ పంచాయతీలకు కేవలంకేంద్ర ప్రభుత్వం తప్ప గత టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నిధులు ఇచ్చేటువంటి పరిస్థితులు లేదని, కరీంనగర్ పార్లమెంటు నుంచి కేంద్రమంత్రి ఉన్నందున గతంలో కన్నా మిన్నగా నిధులు వస్తాయని పార్టీ నిధులతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమలాపూర్ మాజీ ఎంపీటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ , తాజా మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, తాజా మాజీ సర్పంచులు గుంట రవి , తిరుపతిరెడ్డి, గుడిపాట సురేష్, స్థానిక సంస్థల జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మొగిలి సారయ్య, కిట్టు గౌడ్, ఊకంటీ నరసింహారెడ్డి , మొహమ్మద్ రఫీ, మల్లారెడ్డి, సంపత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, ముద్దం చందు, ఎడ్ల సురేష్, వెంకటేష్, దయ్యాల శేఖర్, కుక్కల అంజయ్య, ధామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మహేష్, శంకర్, రాజేందర్, విటల్, తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా డా.దరిపల్లి కిరణ్

### అభినందించిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి





అక్షర విజేత ఖమ్మం:
హైదరాబాద్ లోని స్థానిక తాజ్ కృష్ణ హొటల్ లో ఖమ్మం నగరానికి చెందిన తిగుళ్ల వెంకట రమణ నూతన సొసైటీ అధ్యక్షులు మరియు శాలివాహన వెల్పేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డేర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ని శాలివాహన వెల్పేర్ ట్రస్ట్ పౌండర్ %౮% చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాలను, సేవా కార్యక్రమాలను బలోపేతం చేసి కుమ్మరులందరూ ఆర్థికంగా ఎదగటానికి తగిన తోడ్పాటున అందించాలని సూచించారు. స్థానిక బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ హొటల్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ నూతన సొసైటీ కార్యదర్శి డా.ఇలాసాగరపు ప్రసాద్ కుల శ్రేయోభిలాషి మిత్రులు మారుపాక యాకన్న పాల్గొని కులస్తుల ఐక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నడిగొండ నరేష్ ప్రజాపతి ని అభినందించారు.

# భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు దాటవద్దు
### ధారూర్ ఎస్సై రాఘవేందర్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ధారూర్ మండల పరిధిలో ఆయా గ్రామాల ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని. ధారూర్ ఎస్సై ఎస్ రాఘవేందర్ అన్నారు. గురువారం ధారూర్ ఎస్సై ఎస్ రాఘవేందర్ భారీ వర్షాలు కుడుస్తున్న కారణంగా మండల పరిధిలోని దోర్నాల్ వారు ప్రవహిస్తున్న నేపథ్యంలో వాగును పరిశీలించి మాట్లాడాలి.ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు దృష్ట ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తమై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, కూలీపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు వెళ్లాలన్నారు.ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళవద్దని, చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదన్నారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు.వర్షానికి రోడ్లు పాడై గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని సూచించారువర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సూచించారు.అలాగే దోర్నాల వాగును పోలీస్ సిబ్బందితో పరిశీలించారు.

# చిగురుమామిడి లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత:చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజా సమస్యలను పరిశీలిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,రేషన్ కార్డుల పంపిణీ పథకాలు ప్రతిష్టాత్మకమైనవని ఆయన అన్నారు.ఎస్సీ కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తయ్యాయని, మురికి కాలువ నిర్మాణానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నుండి 10 లక్షలు మంజూరయ్యాయన్నారు. అంగన్ వాడి సెంటర్ బిల్డింగ్ మిగులు పనులకు 8 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. గత పదేళ్ళలో సొంత ఇల్లు, రేషన్ కార్డు లేని పేదింటి ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ బడుగు బలహీన వర్గాల పాలిట వరమనారు. ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్, జిల్లెల్ల రమేష్, బుర్ర శ్రీనివాస్, కవ్వంపెల్లి సంజీవ్, సిరవేణి సంపత్, అనువోజు బాల కృష్ణచారి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకల్లో మల్లారెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి తెలంగాణ భవన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు తెలంగాణ భవన్ లో ఉత్సాహభరితంగా కొనసాగాయి.

# నిజామాబాద్ జిల్లాలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడులకను గురువారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పలు కార్యక్రమాలు జరిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో గులాబీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ అభిమాన హీరో కేటీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కేటీఆర్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ పలు ఆలయాలలో ప్రత్యేక పూజలుచేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ నేతలు కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్మూర్ నియోజక వర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి ఆయనకు వివిధ రూపాల్లో బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్కడికక్కడ కేటీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. పేదలకు అన్నదానం చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పలు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ కిట్లను



అక్షర విజేత, దుండిగల్:- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్టే స్మైల్ కార్యక్రమం భాగంగా శంభీపూర్ లోని కార్యాలయంలో కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కే టీ ర్ పుట్టినరోజు సందర్భంగా బడిపిల్లలకు షూస్ ను పంపిణీ



అక్షర విజేత గరిడేపల్లి
గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామం లో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా 70 మంది విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల షూస్ ను గడ్డిపల్లి మాజీ సర్పంచ్ మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి అందించడం జరిగింది

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



అక్షరవిజేత,కేసముద్రం :
స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల లక్ష్మి సాయి గార్డెన్ లో బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షోపన్యాసంలో ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు బీజేపీ పట్ల సానుకులంగా ఉన్నారని, ప్రస్తుతం గ్రామలలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, అదే విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకుని పోవాలని ,ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.బీజేపీ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బలమైన శక్తిగా అవతరించిందని ఉందని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అన్ని స్థాయిల నేతలు కృషి చేయాలని ఆయన సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలన్నారు. కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి సరిపోలిక గ్రాంట్లు లేకపోవడం వల్ల తెలంగాణ అంతటా అనేక పనులు నిలిచిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థలకు 15 వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన విధంగా ఎన్నికలు సకాలంలో జరిగినప్పుడే నిధులు అందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ ,కార్యకర్తల కష్టం ఎప్పుడూ మరచిపోదన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమిచ్చారు. ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి'అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అధిక సంఖ్యలో మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వచ్చిందని అన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్ కొండపల్లి మహేందర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, ఈ కార్యక్రమంలో బీజేపీ , మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్ , గాంతి వెంకట్ రెడ్డి , బూత్ అధ్యక్షులు%ొ%శక్తి కేంద్ర ఇంచార్జ్%ొ% చెల్లగోల వెంకన్న,సింగంశెట్టి మధు, మల్యాల రాములు, బానోత్ సంపత్, జాటోత్ రమేష్, కొంగరి రవీందర్ రెడ్డి, శ్రీనివాస చారి,బచ్చు లక్ష్మీనారాయణ, జాటోత్ గణేష్ సురేష్,గోపాల్ రెడ్డి, పూర్ణ కంటి భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గం లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ..!



అక్షర విజేత, పరకాల/ హనుమకొండ
ఈ నెల19న ఓటర్ నమోదు అధికారులతో రాబోయే ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వాహణకు సిద్ధముగా ఉండాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ చిఫ్ ఎలక్టోరాల్ అధికారి సమీక్షా నిర్యహించి ఆదేశాలు జారీ చేసినారు. ఇట్టి విషయంపై గురువారం రోజు అనగా 24-07-2025 రోజున డాక్టర్ కె నారాయణ ఓటర్ నమోదు అధికారి,104 -పరకాల నియోజకవర్గం గారు పరకాల నియోజకవర్గములోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లతోపాటు నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా బిఎల్ఓ లకు 3 జూలై 2025 నుండి 10 జూలై 2025 వరకు మాస్టర్ ట్రైనర్ల ద్యారా శిక్షణ కార్యక్రమాలు 104 -పరకాల నియోజకవర్గం పరిధిలోని మండలములలో నిర్యహించినారని సమావేశములో తెలిపినారు. ఫారం -6, 6%ూ, 7 ౚ% 8, బి ఎల్ ఓ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లతో పాటు వారి యొక్క విధివిధానాలపై అలాగే స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది అన్నారు. అలాగే పొలిటికల్ పార్టీల యొక్క బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని చెప్పడం జరిగినది. ఇందులో భాగంగా శ్రీమతి టి విజయ లక్ష్మి , తహసిల్దార్, ఏ ఈ ఆర్ వో పరకాల, జి సూర్యప్రకాష్, నాయబ్ తహసిల్దార్ (ఎలక్షన్), యస్ భద్రయ్య, సీనియర్ సహాయకులు (ఎలక్షన్) లతోపాటు బి రాంబాబు, ఎలక్షన్ ఆపరేటర్ పాల్గొనారు.

# శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబైన కోట గుళ్ళు

## నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు



అక్షర విజేత,గణపురం:
గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సోమ,శుక్రవారాల్లో స్వామి వారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణలతో శ్రావణమాస ఉత్సవాలకు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లుముస్తాబయ్యాయి.శుక్రవారం జులై 25 నుండి ఆగస్టు 23 వరకు ఆలయంలో ఉత్సవాలు జరగనున్నాయి.పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా సోమ శుక్రవారాల్లో గణపతి, నందీశ్వరుడు,గణపేశ్వర స్వామికి రుద్రాభిషేకకార్యక్రమంనిర్వహించనున్నారు.ప్రత్యేక దినాల్లో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగాఅలంకరించనున్నారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించనున్నారు.నెలరోజుల పాటుజరిగేశ్రావణమాసఉత్సవాలకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.

# ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను


**వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం**
**ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం**
**ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో...**
**న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం**
**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



అక్షర విజేత వైరా : ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు!

## భక్తులకు అన్నదానం నిర్వహించిన సోమన్న శేఖర్ గౌడ్, మీనా దంపతులు !!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠ మునకు వచ్చిన భక్తులకు ఉ సిరికాపల్లి గ్రామానికి చెందిన సోమన్న గారి శేఖర్ గౌడ్ మీన దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటుచేసిన శేఖర్ గౌడ్ మీనాలకు



ట్రస్టు సభ్యులు రాజా రమణా గౌడ్ ,కల్లూరి హరికృష్ణ దంపతులకు సన్మానం చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**ప్రభుత్వం ఏర్పాట్ లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయం.**




అక్షర విజేత తల్లాడ:
కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్ ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా తెలిపారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

# సరసమైన ధరలకే చేనేత హస్తకళ వస్తువులు 65% డిస్కౌంట్

**మారుమూల గ్రామాల ప్రజలను ఆకర్షిస్తున్న హస్తకళ ప్రదర్శన**
**తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో హాల్ లో వచ్చేనెల ఆగస్టు 3 వరకే చేనేత హస్తకళప్రదర్శన**

అక్షరవిజేత, తాండూరు
తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ ప్రదర్శనలో ఆషాడం స్పెషల్ సరసమైన ధరలకే చేనేత హస్తకళ వస్తువులు లభిస్తాయని చేనేత హస్తకళ ప్రదర్శన అన్నారు. బుధవారం చేనేత హస్తకళ యజమాని మీడియాతో మాట్లాడుతూ, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శన తాండూరు చుట్టుపక్కల ఉన్న మారుమూల గ్రామాల ప్రజలను ఆకర్షిస్తుందని అన్నారు. ఈ ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్గడ్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ వివిధ రాష్ట్రాలలో చేనేత కళాకారులు తయారుచేసిన చేనేత హస్తకళ వస్తువులు తాండూర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 65% డిస్కౌంట్ లభిస్తాయని అన్నారు. ఈ అవకాశం వచ్చేనెల ఆగస్టు 3 వరకే ఉందని, ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు. చేనేత హస్తకళ ప్రదర్శనలో దేశంలోనే వివిధ రాష్ట్రాలలో చేనేత కళాకారులచే అద్భుతమైన ప్రత్యేకమైన స్వీట్లు మరియు రూ.500 నుడి రూ.10,వేల వరకు కొనడం జరుగుతుంది.ప్రత్యేక అల్లికల తో తయారుచేసిన సిల్క్ కాటన్ వస్త్రాలు లభిస్తాయని అన్నారు. వస్త్రాలతో పాటు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, పురుషులకు ఉపయోగపడే ఖాదీ వస్త్రాలతో పాటు, పరుపులు, దుప్పట్లు, టవల్స్, తదితర వస్తువులు లభిస్తాయని అన్నారు. ప్రతిరోజు ఉదయం 10బీ30 నుండి రాత్రి 9:30 వరకు ప్రదర్శన కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# భర్తని హతమార్చిన భార్య



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం కొండగట్టు శివారులో అన్నమనేని సంజీవరావు టేకు తోట ఎదురుగా 14వ తేదీ మార్చి 2023లో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి కాలిపోయిన కేసులో మృతుడు సింగం నడిపి గంగాధర్ ను(45) హత్య చేయించింది మృతుడి భార్య ఏ1 సింగం సంధ్య (40) అని తేలింది.డిఎస్పి రఘు చందర్ తెలిపిన వివరాల ప్రకారం 17వ తేదీ జూలై 2025 మెట్ పెల్లి పోలీసలు నిషేదిత గంజాయి కలిగిన ముగ్గురు వ్యక్తులను పట్టుకొని విచారిస్తుండగా కొండగట్టు శివారులో సింగం నడిపి గంగాధర్ అనే వ్యక్తిని హత్య చేసిన విషయం కూడా చెప్పారని తెలిపారు.మెట్ పెల్లి సాయిరాం కాలనీ కి చెందిన సింగం నడిపి గంగాధర్,సంధ్య భార్యాభర్తలని వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారని,గంగాధర్ తాగుడుకు బానిసై భార్య సంధ్య ని మానసికంగా శారీరకంగా హింసించేవాడని ఇంట్లో వస్తువులు అమ్మి జూదం కూడా ఆడేవాడని భర్త అన్న కొడుకు గ్రహిత్,తల్లి మమతకు చెప్పగా ఇంట్లో మంచిగా ఉండాలని కొట్టి మందలించిన వినకపోవడంతో విసిగిన మృతుడి భార్య సంధ్య భర్తను అంతమొందిస్తేనే తమ సమస్యలు పోతాయని నిర్ణయించుకొని మృతుడి భార్య సంధ్య గ్రహిత్ కు తెలపడంతో 12వ తేదీ మార్చి 2023 న గ్రహీత్ తన స్నేహితులు అబ్దుల్ అప్సర్,పవన్,చేన్న నిఖిల్,సింగం సంధ్య,సింగం మమత ఒక కారు అద్దెకు తీసుకొని మృతుడిని ఎక్కించుకొని కొండగట్టు వద్దకు వచ్చి మద్యం తాగించి మద్యం మత్తులో ఉన్న మృతుడిని అక్కడ చెత్తలో ఉన్న వైర్ల సహాయంతో మెడకు చుట్టి ఊపిరాడకుండా చేసి,టీవీ పిక్చర్ ట్యూబ్ పగలగొట్టి దానితో మెడకో సారు.మృతుడి ప్రాణం పోయిందని నిర్ధారించుకొని ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు శవాన్ని ఎవరు గుర్తించకుండా అక్కడ ఉన్న చెత్త నంతా శవం మీద వేసి తగలబెట్టి తిరిగి అదే కార్లో వెళ్లిపోయారని తెలిపారు.మృతుడి భార్య సంధ్యను భర్త గురించి ఎవరైనా అడగగా తమను వదిలిపెట్టి పోయినట్టు మాయమాటలు చెప్పినట్లు తెలిపారు.ఎ 1 సింగం సంధ్యను అరెస్టు,ఏ 2 సింగం గ్రహిత్,ఎ 3 అబ్దుల్ అప్సర్,ఏ4 చెన్న నిఖిల్ గంజాయి కేసులో జైల్లో ఉన్నారని,ఏ4 పవన్ చంచలగూడ జైల్లో ఉన్నాడ ని,ఏ6 సింగం మమత చనిపోయింది అని తెలిపారు.సిఐ నీలం రవి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యదర్శికి గ్రామ సమస్య తెలియచేసిన ప్రజలు



అక్షర విజేత గరిడేపల్లి
గడేపల్లి మండల పరిధిలోని సర్వారం గ్రామ ప్రజలు వర్షాకాలం శీతాకాలం సీజన్ వచ్చింది గ్రామ ప్రజల ఆరోగ్యం గ్రామ సమస్యలు దృష్టి లో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు గ్రామం లో మురికి కలువలు దోమల పొగ నివారణ మందు చెత్త బండి వీధి దీపాలు లాంటీ సమస్యలు తెలియచేయడం జరిగింది ప్రత్యేక వనరులు కోసం గ్రామం లోని సమస్యలు మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళండి అని గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శి కలిసిన గ్రామ సమస్యలు వివరించారు చింతకాయల నాగేశ్వరావు కొమరాజు భాస్కర్ జయమ్మ చంద్రకళ జానకమ్మ పున్నమ్మ కోటయ్య వీరబాబు రమేష్ బాలసైదులు బాలకృష్ణ పాల్గొన్నారు

# నూతన రేషన్ కార్డులు పంపిణీ



అక్షర విజేత ఇల్లంతకుంట:
మండలంలోని తాళ్లపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఇది కేవలం నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు పొందడానికి మాత్రమే కాకుండా, అనేక ఇతర ప్రభుత్వ పథకాలు, సేవలు పొందడానికి కూడా ఉపయోగపడుతుంది. రేషన్ కార్డు పేద,మధ్య తరగతి ప్రజలకు ఒక ఆర్థిక భరోసానిస్తుంది. ముఖ్యంగా ఆహార భద్రతను కల్పించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి గౌడ్ డైరెక్టర్, గుర్రం ఆదిరెడ్డి, పల్లె రాజశేఖర్ రెడ్డి, ఎలుక రామస్వామి , పల్లె భగవాన్ రెడ్డి, సింగిరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ శాఖ, పల్లె మధుసూదన్ రెడ్డి, రాజయ్య బోద కమలాకర్ రెడ్డి, పల్లె లక్ష్మారెడ్డి, జేరిపోతుల చంద్రయ్య, ఎలుక రమేష్, మాడుగుల మహేందర్ రెడ్డి ,సింగిరెడ్డి మాధవి వివో అధ్యక్షురాలు బట్టు బాబాయ్, ఎలుక బాలమణి, జుట్టు రమ, డీలర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చిగురుమామిడి మండలం ఫోటోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఉపాధ్యక్షులు చిట్టెల విజయ్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్,గౌరవఅధ్యక్షులుమంచికట్ల కనకయ్య,సలహాదారులుగా బరిగెల సదానందం పెనుకుల సురేష్,కార్యవర్గ సభ్యులుగా జి డి నాగేష్,వైద్య సారంగపాణి,మెరుగు శ్రీనివాస్,మాడ దివ్యకరన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు

## డిప్యూటీ తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతిపత్రం

**యుపిఎస్సి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
యుఎస్పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారి పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ ద్వారా గురువారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సపావట్ రవీందర్ నాయక్, టియస్ యుటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు లకుమల్ల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు కొరివి రవి, కార్యదర్శి ఘన్సీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు.....

**విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా.**
**ఖమ్మం నగరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు**
**ఎన్.ఎస్.పి. కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా**



అక్షర విజేత ఖమ్మం:ః-
కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఏఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు.ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్దం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్దతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఉన్న స్థితిగతుల ఆధారంగా కంప్యూటర్ లో బోధన జరుగుతుందని, పిల్లలకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం ఏఐ బోధనతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. తెలుగు, ఆంగ్లం, బేసిక్ మ్యాథ్స్ ను ఏఐ ద్వారా విద్యార్థులు క్రమ పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల చదువుతున్నారని తెలుసుకున్న విద్యా శాఖ కార్యదర్శి పాఠశాల సిబ్బందిని అభినందించారు. మన పాఠశాలకు వచ్చిన పిల్లలు వేరే పాఠశాలకు వెళ్లకుండా చూసుకోవాలని, 5వ తరగతి తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వైపు వెళ్లేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభించామని 1 నుంచి 5వ తరగతి వరకు ఎఐ బోధించే పాఠాలను ఒక యాప్ కు అనుసంధానించి ప్రతి విద్యార్థి పురోగతి ఏ విధంగా ఉంటుందో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 30 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ఏఐ ల్యాబ్ తరగతి ఉండేలా షెడ్యూల్ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా పిల్లల పురోగతిపై సమీక్షలు పెట్టుకోవాలని, ఖమ్మం నగరాన్ని ప్రాథమిక విద్యలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రీ వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**సిసి రోడ్లన్నీ పూర్తి చేస్తాం**
**59వ డివిజన్, 60వ డివిజన్ లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన ,**
**దానవాయిగూడెంలోని కార్తికేయ ఫంక్షన్ హాల్లో 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**



అక్షర విజేత ఖమ్మం:-
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పెద్దోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్థంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు 19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.పేద ప్రజల చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, త్వరలో రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు. 1, 59, 60 డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు, ఇండ్లు ఈ విడతలో రాని వారు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని అన్నారు. ఇండ్ల మంజూరు అయిన వారు, వెంటనే నిర్మాణం చేపట్టాలని, పునాది పూర్తి చేస్తే ఒక లక్ష, స్లాబ్ వరకు ఒక లక్ష, స్లాబ్ వేస్తే 2 లక్షలు, గృహ ప్రవేశంవరకు ఒక లక్ష వెంట వెంటనే అందజేస్తామన్నారు. పావలా కూడా ఎవరికీ ఇవ్వకుండానే రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ,ఈ ప్రాంత ప్రజల పన్నులు, డబ్బు, ఈ ప్రాంత అభివృద్ధి కే ఇస్తున్నామన్నారు. అవసరమున్న ప్రతి చోట సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు బాధపడవద్దని, అర్హులైన అందరికి అందజేస్తామని, పేద వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,మంత్రి మార్గదర్శకాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని 3 డివిజన్లలో రూల్స్ ప్రకారం, న్యాయంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేశామన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, మొదటి విడతలో రాని వారికి, తదుపరి విడతల్లో వస్తాయని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# గుట్టలకు గురి



## జిల్లాలో యధేచ్ఛగా మొరం దందా
## తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత
## మాయమవుతున్న గుట్టలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో అక్రమ మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు గుట్టలకు గురిపెట్టి వాటిని కనుమరుగు చేస్తున్నారు. అనుమతులు పేరిట కొండలను పిండి చేస్తున్నారు. అదికార పార్టీ నాయకుల అండదండలతో మొరం దందా యధేచ్ఛగా సాగుతోంది. ఇటీవల కాలంలో మట్టి, మొరానికి డిమాండ్ పెరిగింది. ఇళ్ల నిర్మాణం, వెంచర్లు, వ్యవసాయానికి అత్యధిక వినియోగం ఉండటంతో అక్రమంగా తవ్వకాలను కొనసాగిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పలు మండలాల పరిధిలోని ప్రభుత్వ భూములు, గుట్టలలో తవ్వకాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఎక్కువగా రవాణా చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పలు చోట్ల గుట్టలు ఈ తవ్వకాలవల్ల మాయమవుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం విమర్శలకు దారితీస్తుంది. భారిగా మామూళ్లు ముట్టచెప్పడంతో అక్రమ మొరం దందాను నియంత్రించలేకపోతున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లు, ఇతర కారణాలతో అధికారులు ఆ వైపు చూడటం లేదు. కొన్నిచోట్ల నామమాత్రం జరిమానాలతో అక్రమ రవాణాదారులు తప్పించుకుంటున్నారు. మట్టి, మొరం అవసరాలు పెరిగినందున జిల్లాలోని పలు మండలాల పరిధిలో అనుమతులు ఇస్తే ఈ అక్రమ రవాణాకు చెక్ పడే అవకాశం ఉన్న అధికా రులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**పెరిగిన భవన నిర్మాణాలు...**

జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణం భారీగా పెరిగింది. అన్ని గ్రామాల పరిధిలో ప్రతి సంవత్సరం కొత్త ఇండ్ల నిర్మాణం జరుగుతుంది. ఈ ఇండ్ల నిర్మాణం కోసం మట్టి, మొరం అవసరం పెరిగింది. మండల స్థాయిలో లేదా గ్రామ స్థాయిలో తవ్వకా ఇవ్వకపోవడం వల్ల ఎక్కువ రం, మట్టి సరఫరా దారులపైరు. వారిద్వారానే కొనుగోలుపాటు వెంచర్ల నిర్మాణానికి, మొరం, మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. రాత్రి,పగలు అనే తేడాలేకుండా మొరం తవ్వకాలను ఇష్టాను సారంగా చేపడుతున్నారు. జిల్లాలో పరిస్థితి 'తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అన్నచందంగా మారింది. కొందరు వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అందినకాడికి దండు కుంటున్నారు. వ్యవసాయానికి అవసరాలు పెరగడంవల్ల మట్టికి డిమాండ్ పెరిగింది. నర్సరీలకు, రోడ్ల నిర్మాణానికి మొరాన్ని ఉపయోగిస్తున్నారు. అనుమతులు ఉన్న క్వారీలనుంచి సరఫరా చేసిన జిల్లాలోని ఇతర మండలాలకు దూరం ఎక్కువగా ఉండటం వల్ల తమకు దగ్గరగా రవాణా చేసేవారిపైనే ఆధారపడుతున్నారు. వారు చెప్పేరేటుకు కొనుగోలుచేసి అవసరాలు తీర్చుకుంటున్నారు. మొరం. మట్టి ఎక్కువగా అవసరం ఉన్న వారు మండలస్థాయి అధికారులను కలిసి అనుమతులు ఇవ్వాలని కోరినా అవకాశం లేకపోవడంవల్ల ఈ అక్రమతవ్వకాలు కొనసాగుతున్నాయి. నిజామాబాద్ నగరం చుట్టూ గల మాక్లూర్, ఎడపల్లి, మోర్తాడ్ నిజామాబాద్ రూరల్, డిచ్పల్లి మండలాల పరిధిలో భారీగా మట్టి, మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా గుట్టలు, అటవీ ప్రాంతాల్లో రాత్రివేళల్లో జేసీబీల ద్వారా తవ్వకాలను చేపడుతూ టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ రవాణా ఎక్కువ మొత్తంలో జరుగుతున్న పట్టించుకునే వారు లేరు. కొన్నిచోట్ల టాస్కోర్స్, మైనింగ్, పోలీసు అధికారులు పట్టుకున్న ఫలితం ఉండటంలేదు. మండలాల స్థాయిలో తెలినే ఈ వ్యవహారం జరుగుతున్నా కిందిస్థాయి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్నిచోట్ల వారికి సహ కరిస్తున్నారు. మండల స్థాయి నేతల కనుసన్నల్లో ఇవి జరుగుతుండటం వల్ల కొన్నిచోట్ల అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని మండలాల పరిధిలో సిండికేట్గా మారి మట్టి, మొరం తవ్వకాలను చేసి సరఫరా చేస్తున్నారు. నిజామాబాద్ రూరల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య అనుచరులు ముగ్గురు వ్యక్తులు సిండికేట్గా మారి మట్టి, మొరం తవ్వకాలు కొనసాగిస్తున్నారు. నగరం చుట్టూ మండలాల పరిధిలో ఇదే పరిస్థితి ఉంది. టాస్క్ ఫోర్స్ తో పాటు ఇతర అధికారులు వాహనాలు సీజ్ చేసినా మొరం తవ్వకాలు ఆగడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు కొలువుదీరినా జిల్లా కేంద్రం నుంచే ఈ అక్రమ మొరందందా కొనసాగడం మొరం దందా ఏస్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

## ప్రమాదాల అంచున... శిథిల వంతెన

### నూతన వంతెన నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని చిన్నదడ్గి-పెద్దదడ్గి గ్రామాల మధ్యగల వంతెన శిథిలావ్యస్థకు చేరింది. గత 20 సంవత్సరాల కిందట నిర్మించిన వంతెన మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెన పై భాగంలో స్లాబ్ ధంసమై, ఇనుప చువ్వలు బయటపడి, గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వంతెన ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఎల్లారం, రాజాపూర్, సీతారాంపల్లి, శాంతాపూర్, పెద్ద దడ్గి గ్రామాల ప్రజలు బిచ్కుంద మండలానికి రావడానికి ఈ వంతెన ద్వారానే రాకపోకలు సాగిస్తారు. ఎప్పుడు వంతెన కూలుతుందోనని ప్రజలు భయాందోళనలతో రాకపోకలు సాగిస్తున్నారు. ఏ ప్రమాదం జరగకముందే రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం కాలనీ వాసుల ఆవేదన

### పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించని మున్సిపల్ అధికారులు



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కుమ్మరి గల్లీలో బోరు చెడిపోయి గత రెండు నెలలుగా నీటి కొరతతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నీళ్లు లేక పక్క గల్లీ నుండి బిందెల ద్వారా నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని వ్యక్తం చేశారు. నీటి సమస్య, చెత్త బండి కూడా అందుబాటులోకి తేవాలంటూ మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించిన స్పందించడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి అధికారులు నీటి సమస్య తీర్చని యెడల కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తామన్నారు.

## బబ్బురి నర్సాగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి



అక్షర విజేత గజ్వేల్

మర్కుక్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు బబ్బురి మలేష్ గౌడ్ వాళ్ళ నాన్న బొబ్బారి నర్సాగౌడ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి గురువారం రోజు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.వారితోపాటు సీనియర్ నాయకులు సాజిద్,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మర్కుక్ గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి శంకర్ సెట్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకొస్తుంది

### మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు
### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు, రక్తధానం శిభిరం



అక్షర విజేత ఖమ్మం:ı-

తెలంగాణ ఐకాన్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకొస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు లు అన్నారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నాయకత్వంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐకాన్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువనేత కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిధులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆర్.జె.సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ రక్తదాన శిభిరంలో 60మందికి పైగా రక్తధానం చేశారు. కేక్ కటింగ్, రక్తదానం అనంతరం లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, అదేవిదంగా ఖమ్మం జిల్లాలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. కేటీఆర్ అధికారంలో ఉన్నా, లేకున్నా తన పుట్టినరోజు సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు, ఫీజులు, ప్రభుత్వ ఆసుపత్రులకు అంబులెన్సులు, వికలాంగులకు వాహనాలు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రగతిలో భాగంగా కేటీఆర్ కృషి వల్ల రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విస్తృతంగా ఏర్పాటు చేయడంతోనే లక్షలాదిగా ప్రైవేటు ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు కల్పించబడ్డాయన్నారు. సామాజిక సేవలో నిత్యం ముందుండే కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ.. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఆంధ్ర సొసైటీ బ్యాంక్ చైర్మన్ బి రెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాధపాలెం మండలం అధ్యక్షుడు వీరు నాయక్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, పిన్ని కోటేశ్వరరావు, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, శ్రీవిద్య, బత్తుల మురళి, మాజీ ముదిగొండ మండల జడ్పీటీసీ సామినేని హరిప్రసాద్, మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లన్న, శంకర్, బిక్షం, ఇంటూరి శేఖర్, మెంటం రామారావు, మీగడ శ్రీనివాస్ యాదవ్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, మద్దెల విజయ్, మాటేటి కిరణ్, చీకటి రాంబాబు, షారుక్, ఆసిఫ్, అప్సర్, బురాన్, ఆరెంపుల వీరభద్రం, ఉస్మాన్, మన్సూర్, నెమలికొండ వంశీ, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎల్వీ రత్నం, షకీన, శైలజా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నేల 27 న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### అక్షర విజేత రాజేంద్రనగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గ రిపోర్టర్ రవికుమార్

2006-2007 వ విద్యా సంవత్సరంలో శివరాంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ నెల 27 న ఆదివారం సమావేశం కానున్నారు.ఈ సమావేశాన్ని శివరాంపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.తమకు చిన్ననాడు పాఠాలు చెప్పిన గురువులు,నిరంజన్,మల్లయ్య,జిన్నత్,కిషన్,సిమ్లానాయక్,శైలజ,జంగాచారి, మల్లారెడ్డి,అశోక్, కృష్ణమూర్తి,అరుణ్ కుమార్,శ్రీనివాస్,ఇస్మాయిల్,ప్రసన్న లక్ష్మి,లోవలక్ష్మి,జయశ్రీ,గణేష్,చారి, యాదయ్య, విజయలక్ష్మి, నర్సింహా,నర్సింగ్ రావు,టీచర్లను పిలిచి ఈ సందర్భంగా సన్మానించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఆ నాడు కలసి చదువుకున్న సుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు,ఈ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుహొచేసుకోనున్నారు.